క్లుప్తంగా

క్రీడలతో స్నేహభావం


పోటీలు ప్రారంభిస్తున్న రావుల రమేశ్

తిమ్మాపూర్: క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక ధృడత్వానికి దోహదపడతాయని నుస్తులాపూర్ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్ అన్నారు. నుస్తులాపూర్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్ ఐదురోజులు సాగనుందని, యువత విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తూ గ్రామానికి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రపంచస్థాయి క్రీడాకారులు గ్రామీణప్రాంతం నుంచే వచ్చారని, నైపుణ్యానికి పదును పెడితే జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో విజయం సాధిస్తారని పేర్కొన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, వంగాల శ్రీనివాస్ రెడ్డి, చిన్న శ్రీనివాస్ రెడ్డి, నూనె సురేష్, జాడి కొండయ్య, గట్టయ్య, దొంత రమేష్, కనుకయ్య, రంజిత్, చింటూ, ఆజ్జు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధే ధ్యేయం


మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

రామడుగు: విద్యారంగ అభివృద్ధే ధ్యేయం, రాజకీయ రంగంలోరోల్ మోడల్‌గా పని చేస్తానని వి.నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రామడుగు, పెగడపల్లి, గంగాధర మండలాల పట్టభద్రుల ఓటర్ల ఆత్మీయ సమ్మేళనం వీఎన్ఆర్ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. గ్రంథాలయాల్లో కనీస వసతులు లేకపోవడంతో పట్టభద్రులు, నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని, ఎమ్మెల్సీగా గెలిపిస్తే విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమానికి ముందు మండలంలోని షానగర్ అంబేద్కర్ చౌరస్తా నుంచి రామడుగు, గోపాల్‌రావుపేట, జగిత్యాల జిల్లా నామాపూర్, పెగడపల్లి నుంచి గంగాధర మండలంలోని బూరుగుపల్లి ద్వారా గోపాల్‌రావుపేట వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు.

ఉత్తమ విద్యే లక్ష్యం


మాట్లాడుతున్న రమేశ్‌రెడ్డి

తిమ్మాపూర్: మండలంలోని మహాత్మానగర్ పంచాయతీ పరిధిలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలకు ఎన్ఏఏసీ (నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రెడిటేషన్ బోర్డ్ ఆఫ్ కౌన్సిల్) ఏ గ్రేడ్ రావడం గర్వంగా ఉందని విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి అన్నారు. కళాశాలలో శుక్రవారం వివరాలు తెలియజేశారు. హైదరాబాద్‌లోని కళాశాలల్లో ఉన్న వసతులను తమ కళాశాలలో కల్పించి ఉత్తమ విద్య అందించడమే లక్ష్యంగా అటానమస్ హోదా పొందేలా చూస్తున్నామని పేర్కొన్నారు. ఉత్తమ విద్య అందించి, విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నామని, విద్యతోపాటు క్రీడా రంగాల్లో రాణించేలా కృషి చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ నరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, సీఎస్ఈ హెచ్ఓడీ శ్రీరామ్, మీడియా ఇన్చార్జ్ రమేష్ ఉన్నారు.

రక్తదాన శిబిరం



రామడుగు: మండలంలోని వెలిచాలలో రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం అభిమానులు రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రతి ఒక్కరు రక్తదానంకు ముందుకు రావాలని వెంకటేశ్వర్‌రావు కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కిష్టారెడ్డి, మండల నాయకులు రవీందర్‌రావు, సంజీవరావు, కుందన్‌రావు, శ్రీనివాస్, ప్రశాంత్, వెంకటరమణ పలువురు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

శంకరపట్నం: మండలంలోని ఆముదాలపల్లిలో శుక్రవారం ద్విచక్రవాహనం, కారు ఢీకొన్న సంఘటనలో మున్సిపల్ ఉద్యోగికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు... కొత్తగట్టుకు చెందిన నల్ల సుజాత జమ్మికుంట మున్సిపాలిటీలో శుక్రవారం విధులు ముగించుకుని మరో ఉద్యోగితో కలిసి ద్విచక్రవాహనంపై వస్తుండగా కారు ఢీకొట్టి వెళ్లిపోయింది. ప్రమాదంలో సుజాతకు తీవ్రగాయాలయ్యాయి. కుటుంబసభ్యులు సుజాతను కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

భక్తిశ్రద్ధలతో 'ముక్కోటి' పూజలు

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లోని శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ఆలయాలకు పోటెత్తారు. వేకువజాము నుంచే వేంకటేశ్వరస్వామివారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులతోపాటు పలువురు ప్రముఖులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు.


హుజూరాబాద్: పూజలు చేస్తున్న అర్చకులు


రామడుగు: వెలిచాల శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో...


జమ్మికుంట: ఆలయంలో స్వామివారి దర్శనానికి హాజరైన భక్తులు


శంకరపట్నం: కేశవపట్నంలో ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు


చిగురుమామిడి: సుందరగిరిలో స్వామివారి దర్శనం కోసం భక్తుల క్యూలైన్


మానకొండూర్: రథంపై స్వామివారి ఊరేగింపు


తిమ్మాపూర్: రేణికుంట ఆలయంలో మాజీ వైస్ ఎంపీపీ వీరారెడ్డి

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

గంగాధర: మహిళలు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీవో కస్తూరి అన్నారు. మండలంలోని మంగపేట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని, ఇంటి ఆవరణలో ఆకుకూరలు, కూరగాయల మొక్కలు నాటుకోవాలని, పిల్లలు, పెద్దలు కూల్‌డ్రింక్స్‌కు బదులుగా మజ్జిగ, నిమ్మరసం తాగి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య మహిళలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళలు పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఏసీడీపీవో నర్సింగారాణి, సూపర్‌వైజర్ రేణుక, అంగన్‌వాడీ టీచర్ మంజుల, ఆశవర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

గన్నేరువరం: గన్నేరువరంలోని అంగన్‌వాడీ–2లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ టీచర్ పుష్పలత, తల్లిదండ్రులున్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో పుల్లయ్య

ఇల్లందకుంట: మహిళలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకే శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని ఎంపీడీవో పుల్లయ్య అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని సిరిసేడు జీపీ ఆవరణలో నిర్వహించిన శుక్రవారం సభలో మాట్లాడారు. పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇల్లందకుంట పీహెచ్‌సీ వైద్యులు తులసీదాస్, కార్యదర్శి శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి పాల్గొన్నారు.



నీటిని తరలించొద్దని ధర్నా

చొప్పదండి: చెరువు నీటి తరలింపును అడ్డుకోవాలని కోరుతూ మండలంలోని రాగంపేట, చిట్యాలపల్లి, రెవెల్లి గ్రామాల రైతులు, మత్స్య కార్మిక సహకార సంఘం సభ్యులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రాగంపేట నుంచి బైక్, వాహనా లపై ర్యాలీగా చొప్పదండి వరకు తరలివచ్చారు. రెవెల్లి చెరువు పైన ఉన్న రైతులు మోటార్ల ద్వారా నీటిని తోడేస్తున్నారని, ఆయకట్టు రైతులకు నీరందే అవకాశం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రెండు సార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని, మోటార్లను తొలగించి న్యాయం చేయాలని కోరారు. నీటి పారుదలశాఖ అధికారుల దృష్టాకి తీసుకెళ్తామని రెవెన్యూ అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

మానకొండూర్: మండలంలోని చెంజర్ల, కొండపలకల 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈ లక్ష్మణమూర్తి తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

హుజూరాబాద్: పట్టణంలోని సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ఏఈ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రామడుగు: రామడుగు మోడల్ స్కూల్‌లో ఆరు నుంచి పదో తరగతిలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తుల చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఆడెపు మనోజ్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో వంద, ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీ సీట్లు భర్తీ చేయనున్నామని, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రెవెన్యూ శాఖలో బదిలీలు

కరీంనగర్ అర్బన్: రెవెన్యూ శాఖలో భారీగా బదిలీలు చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ ఉత్తర్వులు జారీ చేశారు. 13 మంది సీనియర్ అసిస్టెంట్లు/గిర్దావర్లకు స్థాన చలనం కల్పించారు. బదిలీ అయిన వారి వివరాలిలా ఉన్నాయి. అక్బరుస్సేన్ తిమ్మాపూర్ నుంచి కలెక్టరేట్‌కు, అశోక్ కలెక్టరేట్ నుంచి తిమ్మాపూర్‌కు, షరీఫ్ సీనియర్ అసిస్టెంట్ తిమ్మాపూర్ నుంచి గిర్దావర్‌గా తిమ్మాపూర్‌కు, రజనికుమార్ తిమ్మాపూర్ నుంచి కొత్తపల్లికి, మాధవి వెయిటింగ్ తిమ్మాపూర్, మన్మిత్‌సింగ్ కొత్తపల్లి నుంచి కలెక్టరేట్, శ్రీనివాసరావు వెయిటింగ్ వీణవంక, రవి వీణవంక నుంచి జమ్మికుంట, సంపత్ చిగురుమామిడి నుంచి కలెక్టరేట్, అరుణ్‌కుమార్ కలెక్టరేట్ నుంచి చిగురుమామిడి, అయేషారఫత్ గంగాధర నుంచి కలెక్టరేట్ ఎస్డీసీ, లక్ష్మీనారాయణ చొప్పదండి వెయిటింగ్, ఆత్ర మహమ్మది ఎస్డీసీ కరీంనగర్ నుంచి చొప్పదండికి బదిలీ అయ్యారు.

నాయబ్ తహసీల్దార్లు ..

కరీంనగర్ అర్బన్: జిల్లాలో పలువురు నాయబ్ తహసీల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తిమ్మాపూర్ నాయబ్ తహసీల్దార్ లక్ష్మణ్‌ను ఎస్డీసీ కలెక్టరేట్, మానకొండూర్ ఎలక్షన్ డీటీ రాకేశ్‌ను తిమ్మాపూర్ నాయబ్ తహసీల్దార్‌గా, ఎస్డీసీ డీటీ స్వరూపరాణిని చిగురుమామిడి నాయబ్ తహసీల్దార్‌గా బదిలీ చేశారు.

నరహరిని కలిసిన గుణసాగర్



జమ్మికుంట: మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరికిపండ్ల నరహరిని పట్టణానికి చెందిన ఆలయ ఫౌండేషన్ ప్రతినిధి గాదె గుణసాగర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

సీలింగ్ ఫ్యాన్‌ల బహూకరణ

చొప్పదండి: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలకు గుర్రం చిన్న ఎల్లారెడ్డి ట్రస్టు సభ్యులు శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డిల ఆధ్వర్యంలో రూ. పదివేల విలువైన సీలింగ్ ఫ్యాన్లు బహూకరించారు. విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. హెచ్ఎం జె. శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

హుజూరాబాద్: జర్నలిస్ట్ ముకేశ్ చంద్రను హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని హుజూరాబాద్ ప్రెస్‌క్లబ్ కన్వీనర్ ధర్మారెడ్డి, కో కన్వీనర్లు రాములు, సాయికృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు మాక్సుద్ డిమాండ్ చేశారు. హత్య, భౌతిక దాడులకు జర్నలిస్టులు వెనకడుగు వేయరని పేర్కొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

శంకరపట్నం: రజకులపై సినీ దర్శకుడు చిట్టిబాబు వ్యాఖ్యలను నిరసిస్తూ కేశవపట్నంలో శుక్రవారం రజక సంఘం నాయకులు నిరసన తెలిపారు. ఓ టీవీ చానల్ డిబేట్‌లో అనుచిత వ్యా ఖ్యలు చేసిన చిట్టిబాబు క్షమాపణలు చెప్పాలని రజక సంఘం మండల అధ్యక్షుడు తిరుపతి డిమాండ్ చేశారు. కరీంనగర్–వరంగల్ జాతీయ రహదారిపై రాస్తారోకో చేసి దిష్టిబొమ్మ దహనం చేశారు. నియోజకవర్గ కన్వీనర్ శంకర్, క్రాంతికుమార్, శ్రీనివాస్, కిరణ్, సంతోష్, సమ్మయ్య, వెంకటేశ్, ఐలయ్య, రవి, మహేశ్, సతీష్ పాల్గొన్నారు.

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

గన్నేరువరం: డీటీఎఫ్ క్యాలెండర్‌ను మండల విద్యాధికారి రామయ్య శుక్రవారం విద్యా వనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు నరేందర్, ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, నాయకులు సాయిశిరిష, మధు, బాలయ్య, లక్ష్మీరాజం, లక్ష్మీనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన బండి వెంకటేశ్ గుమస్తాగా విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. పట్టణ గుమస్తాల సంఘం అధ్యక్షుడు పోశాల వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం వెంకటేశ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. అడ్తిదారులు, గుమస్తాల ఆధ్వర్యంలో రూ. 53 వేలు సేకరించి, మృతుడి కూతురు అన్వితశ్రీ పేరుమీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. కార్యక్రమంలో అడ్తిదారుడు గుత్తి కుమార్, గుమస్తాలు, మిత్రులు పాల్గొన్నారు.

మానకొండూర్: మండలంలోని పెద్దూర్‌పల్లి గ్రామానికి చెందిన గంగినేని అజయ్(24)గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, నాయకులు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, నెల్లి శంకర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

ఇంటిని ఢీకొట్టిన ఇసుక ట్రాక్టర్

చొప్పదండి: పట్టణంలోని భూపాలపట్నం చౌరస్తాలో ఇసుక ట్రాక్టర్ అదుపుతప్పి ఇంటిని ఢీకొట్టడంతో ఇంటి గోడ ధ్వంసమైంది. ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ప్రహరీతో పాటు ఇంటిని బలంగా ఢీకొట్టింది. ఆ సమయంలో కుటుంబ సభ్యులు లేక పోవడంతో ప్రాణాపాయం తప్పింది.

మిస్సింగ్ కేసు

ఇల్లందకుంట: మండలంలోని మల్యాలకు చెందిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మికుంటలోని ఓ మెకానిక్ షాప్‌లో పని చేస్తున్న వంశీ (21) ఈ నెల 7న షాపుకు వెళ్లి ఇంటికితిరిగి రాలేదు. కుటుంబసభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లలో ఆచూకీ లభించకపోవడంతో తండ్రి సారయ్య ఫిర్యాదుతో శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఆచూకీ తెలిస్తే 8008476362 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

వీణవంక: మండలంలోని చల్లూరు గ్రామ శివారులోని సబ్‌స్టేషన్ పరిధిలో ఎనిమిది మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు. పక్కా సమాచారంతో దాడి చేసి రూ.15,600 స్వాధీనం చేసుకున్నామని ఎస్సై వివరించారు.

ఆకట్టుకున్న భజన బృందం సంకీర్తనలు



శంకరపట్నం: కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో (జాతర) భాగంగా శుక్రవారం రాత్రి మండలంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన శివరామకృష్ణ భజన బృందం ఆలపించిన సంకీర్తనలు, భజనలు భక్తులను ఆకట్టుకున్నాయి. జాతర సందర్భంగా భజన మండలికి మంత్రి పొన్నం ప్రభాకర్ అవకాశం కల్పించారున. తనుకు ఓంకారం, నరేందర్ తదితరులు ఆలపించిన సంకీర్తనలు ఆకట్టుకున్నాయని వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తనుకు ప్రభాకర్ తెలిపారు.



రామడుగు: మండలంలోని వెదిర జీపీ పరిధి పద్మశాలీ కాలనీ నుంచి హిమ్మత్‌నగర్ వెళ్లే దారిలో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో నీరు వృథాగా పోతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. పలుమార్లు అధికారులకు సమాచారం అందజేసినా స్పందన లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా నీటి వృథాను అరికట్టాలని గ్రామానికి చెందిన నరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శారోన్, మిషన్ భగీరథ ఏఈ, రామడుగు సెల్ నంబర్: 6309954418

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

కార్యకర్తలకు అండగా ఉంటా

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్: కార్యకర్తలకు అండగా ఉంటానని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. కరీంనగర్ కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధి అలుగునూర్‌లో పలు కుల సంఘాల భవనాలకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, కార్పొరేటర్ శారదతో కలిసి శుక్రవారం భూమిపూజ చేశారు. అనంతరం కొత్తపల్లిలో పార్టీ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని, అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీలో అందరూ సమానమేనని, కొత్త, పాత తారతమ్యాలకు తావులేదని, కలిసి పని చేయాలన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గోపు మల్లారెడ్డి, కుంట రవీందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, గవ్వ రాజేందర్ రెడ్డి, మామిడి అనిల్, బుడిగే కొండయ్య, పోలు రమేశ్, పోలు రాము, ఎస్.కొండల్ రావు, నోముల అనిల్, కొత్త తిరుపతిరెడ్డి, బండారి రమేశ్, రెడ్డిగాని రాజు, బుదారపు శ్రీనివాస్, చెన్నబోయిన రవి, కొత్త రాజిరెడ్డి, కాల్వ మల్లయ్య, టి.రమేశ్, అట్ల అనిల్ కుమార్, కర్ర మణికంఠ, గొట్టిముక్కల సంపత్, ఎండీ హసన్, తాజుద్దీన్, ఆశిక్ పాషా పాల్గొన్నారు.

పన్నుల వసూలులో మొదటి స్థానం

జమ్మికుంట: జమ్మికుంట మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వసూలులో రాష్ట్రంలో మొదటి స్థానం సాధించిందని, పాలకవర్గం, చైర్మన్, వైస్ చైర్‌పర్సన్, మున్సిపల్ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో 2024–25 సంవత్సరానికి ఇప్పటివరకు 64 శాతంకు పైగా పన్నులు వసూలు చేశామని, మార్చి 31 వరకు వందశాతం పూర్తి చేయాలని సూచించారు. పన్నుల వసూళ్లకు సహకరించిన పాలక వర్గం, అధికారులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలపగా అధికారులు, సిబ్బంది కమిషనర్ అయాజ్‌ను పూలమాల, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాజిరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


కమిషనర్‌ను సన్మానిస్తున్న అధికారులు, సిబ్బంది


ఇల్లందకుంటలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు,


సైదాపూర్‌లో బహుమతుల ప్రదానం

ముందస్తు సంక్రాంతి

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుతులు ప్రదానం చేశారు.


జమ్మికుంట: వేడుకల్లో టీచర్లు, విద్యార్థులు


చిగురుమామిడి జెడ్పీపాఠశాల ఆవరణలో మాట్లాడుతున్న తహసీల్దార్ రమేశ్


హుజూరాబాద్ జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు

తహసీల్దార్‌కు వినతి

మానకొండూర్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం రూ.రెండు లక్షల రుణమాఫీ చేయడంతోపాటు రైతుభరోసా అందించాలని శుక్రవారం బీజేపీ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు రంగుభాస్కరాచారి మాట్లాడుతూ... ప్రధాన మంత్రి ఫసల్‌బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో తక్షణమే అమలుచేసి రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, లక్ష్మణాచారి, ప్రభాకర్, తిరుపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చొప్పదండి: రైతుభరోసా తక్షణం విడుదల చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలఅధ్యక్షుడు తోట కోటేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. బత్తుల లక్ష్మీనారాయణ, తొట్ల తిరుపతి, గొల్ల గట్టయ్య, చిల్ల శ్రవణ్, చల్ల అనూష్, మొగిలి మహేశ్, పెద్ది వీరేశం, గుండేటి శివశంకర్, తాటికొండ కుమార్, తదితదరులు పాల్గొన్నారు.